

www.gurujnanam.org

# శ్రీమద్భాగవతం ఆణిముత్యాలు

Contributor for Bhagavatam CD 1-1 to 1-5 Aanimutyalu: RAJESHWARI.M

- భాగవతాన్ని ఉపదేశముగా వినాలి, ఉపన్యాసంగా కాదు, మంత్రోపదేశంగా భావించి వినాలి.
- వ్యాసకృతమైన భాగవతం వేదభాష, కొన్ని ఘట్టాలలో సమాధి భాష.
- భాగవతం ఆయువు పూర్తి అయ్యేవరకు పట్టుకోవాలి.
- వసుదేవజ్ఞానం తెలుసుకొనడానికే భాగవతం, భగవంతునికి సంబంధించినవారు భాగవతులు, భగవంతునికి సంబంధించినది భాగవతం.
- భగవంతుని లీలలు, భాగవతుల చరిత్రలు, ఈ రెండు భగవత్ సంబంధమైనవి, కలిసి భాగవతం.
- సత్యధృపుడైన బ్రహ్మం తెలుసుకొనడానికై ఈ భాగవత శ్రవణం.

◈వేదాంతవిద్య తామై వున్నవారే పరమహంసలు. ఆ పరమహంస శుక యోగీంద్రులు, అందుకనే. భాగవతాన్ని పరమహంస సంహిత అంటారు.

◈భగవతామృతం శుకమహాముని. భాగవతం గంభీర్యం, తేలికయినది కాదు.

◈"సత్యం పరం ధీమహి" గాయత్రీ నామ బ్రహ్మ స్వరూపమైనది ఈ శ్రీ మహాభాగవతము.

◈భాగవతమనే కల్పవృక్షం మహా ఫలం ఇస్తుంది, మహాఫలం అంటే మోక్షం. విశేషమేమిటంటే ఇది భూమిపై వెలసింది. "విశ్వమంతా విష్ణుమయం, హరిమయం"

◈కాల సర్పం కాటేస్తుందనే 'ఎరుక' ఉన్న ప్రతి జీవి పరీక్షిత్తే.

◈వేదమనే మహావృక్షానికి కాసిన పండే 'భాగవతం' జగత్తు అనే నేలపై నిలబడి ఆశగా అందుకోవాలని చూసేవానికి 'శుక మహర్షి' చిలకగా ఆ పండుని అందిస్తోంది.

◈చిలక్కొట్టిన పండు అంటె తాను రుచి చూసి అది ప్రపంచానికి అందించిన శుఖ మహర్షియే. బ్రహ్మం అయిన  వాడు మాత్రమే ఇతరులకు అది అందించగలడు కదా !.

◈మనస్సు సమస్య దగ్గరకు  వెళితే భాధ, పరమాత్మ దగ్గరకు వెళితే జ్ఞానం.

◈భక్తికి ముక్తి దాసి, భక్తి దేవత కలియుగంలో బృందావనం అయ్యింది.

◈వేదాంతసారం భాగవతం, వేదమనే  కల్పవృక్షానికి పండిన పండు భాగవతం.

◈వేదమాత వెయ్యి తల్లుల బిడ్డ అన్నారు శంకరులు.

◈తపించినవారికే భాగవతం, మోక్షం ఇచ్చే గ్రంధం భాగవతం, బ్రతుకు కోసం చెపుతుంది భాగవతం.

◈కలౌ కేశవ కీర్తనాత్ - తపస్సుతో, యోగముతో ఏ ఫలాన్ని పొందుతామో, ఆ ఫలాన్ని ఈ కలియుగంలో కేవలం కేశవ కీర్తనతో పొందగలము.

◈భాగవతానికి నాయకుడు వాసుదేవుడు, వసించి ప్రకాశించే బ్రహ్మమే వాసుదేవుడు. వాసుదేవ విజ్ఞానమే భాగవతం.

◈వాసుదేవుని యందు భాసించునదే ఈ ప్రపంచం. సర్వం అతని దివ్య కళామయం.

◈వేదాంతాన్ని బ్రహ్మసూత్రాలు సూత్రప్రాయంగా చేప్పేయి, భాగవతం బ్రహ్మసూత్రాలను కావ్యరూపంలో చెపుతుంది.

◈ప్రస్థానత్రయ స్వరూపమే భాగవతం.

◈ అంతుచిక్కని బ్రహ్మమును మనకి అందించడానికై తానే రావడం –కృష్ణుడు

◈ జగద్వర్ణన జగదీశ్వరుడుగా తెలుసుకోవాలి.

◈సందేహంతో చేసే మంత్రం, ఏకాగ్రత లేని జపం, గురువాక్యాలమీద విశ్వాసం లేకపోవడం, వ్యర్థము.

◈విశుద్ధ సత్వ గుణం అంటే రజో, తమో గుణాలు లేని శుద్ధమైన సత్వ గుణం, ఈ విశుద్ధసత్వ గుణంతో భగవంతుడు అవతారాలు దరిస్తాడు. అట్టి శుద్ధ

సత్వరూపుడైన భగవంతుడిని ధ్యానిస్తే మనలో సత్వ గుణం పెంపొందుతుంది.

◈భక్తి లేని పాండిత్యం వ్యర్థం ,పండితుడికి భక్తి ఉంటె భాగవతం పండుతుంది !

◈కాల సర్పం నుండి జీవుని రక్షించేది భాగవతం .

◈జ్ఞాన, వైరాగ్యములు లేని భక్తి పిల్లలను కోల్పోయిన తల్లి లాంటిది .

◈భక్తి ఎక్కడ ఉంటె కృష్ణుడు అక్కడ ఉంటాడు .

◈ఏది పట్టుకున్నా వీలుకాని కలియుగంలో కేశవ కీర్తనలతో మోక్షాన్ని పొందవచ్చు .

◈భాగవత శ్రవణం,జ్ఞాన వైరాగ్యయుత భక్తిని ప్రసాదించ గలదు .

◈నీ ప్రారబ్ధం వివేకము సరిపోనపుడు మహాత్ములను ఆశ్రయించు.

◈◈భాగవత స్వరూపానికి నమస్కారము◈◈

◈విశ్వమంతా వ్యాపించిన పరమేశ్వరుడు కనుక “విష్ణువు”.

◈విశ్వానికి మూలమై, సాక్షియై, శక్తియై నడిపిస్తున్న ఈశ్వర చైతన్యాన్ని బహువిధాలుగా దర్శించి, ఆవిష్కరించిన అద్భుతాలను ధ్యానశ్లోకాలుగా, స్తోత్రాలుగా మన మహాఋషులు అందించారు.

◈నామరూపాలతో కొట్టుమిట్టాడుతున్న మనం,దివ్యనామ, దివ్యరూపం స్వీకరించి మనకోసం అవతరించినవాడు భగవంతుడు.

◈”కృష్ణస్తు భగవాన్ స్వయం” భాగవతం కృష్ణుడిదే, కృష్ణ పరమాత్మ చరిత్ర.

◈సంతతయ భక్తి అంటే నిరంతరం, బహుకాలం దృడంగా ఈశ్వర స్పృహతో జీవించడం.

◈వాసుదేవుడు ప్రద్యుమ్నుడు (సృష్టి కర్త), అనిరుద్ధుడు (స్థితి కర్త), సంకర్షణుడు (లయ కారకుడు).

◈విరక్తులకు రక్తి కట్టించేవాడు నారాయణుడు.

◈కృష్ణస్వామి ఒకో లీలలో ఒకో ఉపనిషత్తత్వం చూపించేరు.

◈శ్రీహరి నామాన్ని ప్రశంసిస్తూ స్తుతించే కావ్యం బంగారు కమలాలతోనూ, హంసల సమూహంతోనూ ప్రకాశించే మానససరోవరంవలె ప్రకాశిస్తుంది.

◈విశ్వమే విష్ణుడు, మరొకటిలేదు, ఈ విశ్వానికి జన్మ, వృద్ధి, లయలు ఆ పరమేశ్వరునిచేతే కలుగుతాయి.

◈◈ఇది శ్రీకృష్ణలీలామృతం◈◈

◈స్తోత్రము అంటే భగవత్తత్వాన్ని అందించే శాస్త్రం.

◈మనస్సును దిగాలుపరిచేది భక్తి కాదు, దృఢపరచేది భక్తి.

◈కృష్ణుని ప్రతిరూపం మధురమే, అనేక మదురమైన రూపాలతో తన అవతారాలలో సాక్షాత్కరించేరు.

◈బ్రతుకురధాన్ని నడిపే బాధ్యత భగవంతుడికి అర్పిస్తే కనబడే అద్భుత దృశ్యం పార్ధసారధి రూపం.

◈బ్రహ్మతత్త్వం రూపం ధరించి అనుగ్రహిస్తుంది. ఆ రూపాల్లో బ్రహ్మతత్వమే వ్యక్తమౌతోంది. అదే " ఏకం అద్వితీయం బ్రహ్మ".

◈భగవదుపదేశం వ్యర్ధం కాదు, భగవద్ జ్ఞానం విత్తనంలా హృదయ భూమిలో

పడి, మొలకలా వెలికి వచ్చి నిన్ను తరింపచేస్తుంది.

◈వెదికే లక్షణం కలవాడే శ్రోత, శ్రోత పరిషత్తు అయితే, వక్త శుకుడవుతాడు, అప్పుడు జ్ఞానం లభిస్తుంది.

◈అజ్ఞానం చాలు ప్రశ్నించడానికి, గ్రహించడానికి వివేకం కావాలి.

◈భగవంతుడు కావాలి అనుకుంటే, ఆయనే

గురువుని పంపుతారు. మన అందరికి గురువుగారిని పంపినట్లు.

◈భక్తి లేని పాడిత్యం పండదు, పాండిత్యానికి భక్తి తోడు కావాలి.

◈అహంకారాన్ని అరగతియ్యడమే ఆధ్యాత్మిక సాధన.

◈పరమ విరక్తులకు కూడా రక్తి కలిగించినవాడు కృష్ణుడు.

◈కాలక్షేపానికి భగవంతుడు దొరకడు,తపస్సుతో జ్ఞానముతో, ఏకాగ్రమైన సాధనతో, పక్వము అయిన మనస్సుకి భగవదానుభవం తెలుస్తుంది.

◈భగవంతుడు సద్రూపుడు , చిద్రూపుడు అంటే సచిద్రూపుడు, ఆయనే నారాయణుడు (నారం అంటే సర్వజీవుల సమూహం, అయనం అంటే వున్నవాడు). వ్యాపించి వున్నవాడు కాబట్టి విష్ణువు.

◈◈**ఇది భాగవతం**◈◈